నిక్క మితఁడె నామగఁ డగు * నీచుఁడైన. 34

క. హుతవహుఁ డతిశీతలుఁడై
సతతము వెలసిన రవియును * జరమాద్రిఁ దగన్
వితతంబుగ నుదయించినఁ
బతిఁ జేసికొనక విడుతునె * భయమున నితనిన్?

క. అని నేఁ బల్కిన వారును
గినుక న్ననుఁ గాంచి యోసి * కేరడమున మే

మనినారమటంచుఁ దలఁప
కు నిజము పల్కెదము వినవె * కోకిలవాణీ. 36

తే. నీచుఁ డైనట్టివానికి * మాచెలియలి
నిచ్చువారము గామని * యెలమిఁ బల్కి
వాని మరలించి పంపుము * చాన మంచి
కులమున జనించినట్టినిఁ * గోరికొనుము. 37

క. నావుడు నాపల్కుల నే
వావిరి వినలేక సుజన * వర్ణితచరితుఁ
ధీవరుఁ వరుఁ గని తెలిపితి
నావెతలను గాన నతఁడు * నర్మిలి ననియెఁ. 38

ఆ. ఇట్లు నీవు గుంద * నేల కలికిరో? యిం
వీడు వీడి యడవి * వేడ్కఁ జేరి
యందు నొక్కగుడిసె * నమరించుకొని నెమ్మి
నుంద; మిపుడ రమ్ము * మందగమన! 39

ఆ. నిశియుఁ దరిసె, జనులు * నిద్దుర మఱఁగిన
వారు, గుఱ్ఱమొకటి * వచ్చియున్న,
దింతి రమ్ము వనికిఁ, * జింత లేలొకొ నీకుఁ?
గాన నీరిభయము * గలదె మనకు? 40

తే. శీతకిరణుఁ డాకసమునఁ * జెలఁగు నదిగొ,
తారకాగణ మదె పొలు * పారు బయల,
ఘూకమునకుమాత్రమె కను * గూర్కు లేదు,
జాగు సేయక పోదము * చాన లెమ్ము. 41

క. అను నాప్రియుపల్కులకున్
మనమున నామోద మొంది * మారసురూపున్
వినుతామేయగుణాంచితుఁ
గనుఁగొని వేడుక యలరఁగఁ * గడఁకఁ బలికితిన్.

చ. వినుము భవద్వియోగమున
వేఁగఁగఁ జాల ముహూర్తకాలమై
నను, గరుణార్ద్రచిత్తమున
నాయక ప్రోవఁ దలంపవే; యిటుల్
గనుకని నన్ను నేఁచెదరు;
కాంత మదీయమనస్సరోజమున్
బనివడి రంజిలంగ నిఁకఁ
బల్కుము వచ్చెద నిప్డె కానకున్. 43

క. నినుఁగూడి యుండఁ గలిగిన
వనమైనను నాక మగును * వర్ణితచరితా;

నిను నెడఁబాసినతావది
వన మగు స్వర్గనిభమైన * పట్టణమైనన్. 44

క. అన్నలఁ దమ్ముల నెవ్వరి
నెన్నను; కరుణాసముద్ర * హేలాగతి నన్
మన్నన సేయఁగఁ దలఁపవె;
నిన్నే నమ్మెదఁ గరుణ వ * నిశిఁ గొనిపొమ్మా. 45

తే. కాంత వన్యములైనట్టి * కలితఫలస
ముదయములనె నే సుధగాఁగ * మది గణింతు
నెపుడు నీప్రక్క శయనించు * నపుడు శాడ్వ
ల మిల మృదుతల్పముగనె యె * లమిఁ దలంతు.

వ. అనుడు నప్పురుషశార్దూలుం డుల్లాసతరంగితాంతరం
గుండై పంచాస్యధ్యానజనితభయవికంపిత చిత్తంబగు
ద్విరదోత్తమంబుకరణి నల్లకట్టెఁడులగు తోఁబుట్టుల
నెట్టనం దలపోసి బిట్టులుకునన్నుఁ జేరఁ దిగిచి, బిగి
కౌఁగిటం బొదివి జడు పుడిపి,యతి విమలహాసజ్యోత్స్నా
లసన్ముఖేందుబింబంబు వాంచి నాదు మోముపయిం
జేర్చి,.నామనోగతంబగు భయంబును బీల్చి వైవనో నా

నొక్క మక్కువ నించు ముద్దు వెట్టి, హృదయాంత స్థంబగు ననురాగరసంబు వెల్లివిరియునో నా నెసకమెసఁగు నా యశ్రుపూరంబులఁ దనచేలాంచలంబునఁ దుడిచి, నా దగు హృదయపరితాపంబుపరిమితి నెఱుంగం దివిరెడునోయనర్గ శిరంబు మూర్కొని, మారుండను నారామపాలకుండు విత్తినవలపువిత్తనంబులు మొలకలెత్తె ననంగ గగుర్పొడిచిన నా యొడలు నిమిరి తోడ్కొని చని యొక్కింత దవ్వునన యొక వృక్షమూలంబునకుం గట్టఁబడి పల్యాణాది సాధన సన్నద్ధంబయియున్న యుత్తమాశ్వంబుపైఁ దానెక్కి ననుఁ దనపురోభాగంబున నారోహితఁ జేసికొని గుఱ్ఱపుఁ బగ్గంబుల నొకకేల నమర్చి, నన్నొకచేతఁ బట్టుకొని యదలింపుడు నాహయం బతివేగంబుగఁ బఱవఁజాఁగె, నట్లు. 47

తే. గగనతలమునఁ జంద్రుఁడు * గడు వెలుంగఁ,
దారకాగణములకాంతి * తళతళ యన,
నెడఁద నానందసందోహ * మెసక మెసఁగఁ,
దరలినారము కానన * స్థలినిఁ జేర. 48

సీ. చల్లనై యేతెంచి * సల్లలితామోద
ము వహించుగాడ్పుల * మురిప మమర,
జల్లనఁ గుసుమగు * చ్ఛముల నెల్లెడలను
రాల్చుభూజాతము * ల్రహిఁ జెలంగ,
సితద్విక సితమై * యింపారుకోరక
పఙ్క్తులు మణిదీప * పరిణతిఁ గనఁ,
దరళదీధితిపుంజ * ధరములౌ కిసలయం
బులు మణితోరణం * బులన మెఱయ,
నెఱయుహృదయంబునందును * నెమ్మిఁ బెంప
వలఁతియై క్రాలు కానన * స్థలినిఁ జేరి
యెడఁదనానందవారిధి * నెలమిఁ దేలు
చుంటి మలజక్కవలజంట * యుదుటుఁ దోఁప. 49

వ. అట్లు. 50

ద్విపద.

పతిఁ గూడి యిలు వీడి * భయదమౌ కాన
నతివేగమునఁ జొచ్చి * యచ్చోట నొక్క
పర్ణకుటీరంబుఁ * బరఁగంగఁ గట్టి
నిర్ణయింపఁగ రాని * నెమ్మితో నందు

వసియించి సంతోష * వారిధిఁ దేలి
మిసిమి దేఱెడుపండ్ల * మెసవుచు మధుర
కుసుమాసవంబులఁ * గ్రోలి నానాథు
నసమానరూపంబు * హాళిఁ గన్గొనుచు
నాతనితో వేఁట * కై యేగి కీర
పోతంబులనుబట్టి * పొలుపు దీపించు
నురువైనలతల చే * నొకపంజరంబు
నరుదారఁ బొనరించి * యందుఁ జిల్కలను
బెట్టి సంతసమార * వేడ్కమైఁ దీపు
లుట్టిపడఁగ వాని * కొనరంగ మాట
లను నేర్పి వానిక * లస్వనంబు విని
గొనబాలు నెమ్ముల * గోముఁ గన్గొనుచు
నానందపాథోధి * నలరంగఁ దేలి
కాననకుసుమవి * కాసముఁ గాంచి
వనదేవతావాస * పరిణతిఁ గాంచి
యనయంబు దీపించు * నబ్రంపుటీర
ములఁ జేరి ప్రియుఁ గూడి * మోదంబుఁ బొంది
చెలఁగి కూయుచు మూఁగు * చిఱుతేంట్లయులివు

శ్రుతిగాఁ గలరుతంబు * సొంపారఁ బాడి
పతిని మెప్పించిన * వైఖరి పోయె
ననఁదనైతిని నన్ను * ననువాఱ నలువ
కనికరంబును వీడి * కారించి యిట్టు
లలయించుచున్నవాఁ * డయ్యయో పతిని
నలిఁ గూర్పకేమందు * నాదైనయెడరు. 51

చ. అరుదుగ నిల్లు వీడి వన
మందు వసింపఁగ నాథుఁ గూడి యీ
కరణిని వచ్చినట్టిననుఁ
గానఁగనేరకనాఁడు భ్రాత లా
పురమున నెల్లెడ న్వెదకి
పోకుఁచు నివ్వనిఁ జేరి మమ్ముఁ జె
చ్చెరఁ గని కోపవహ్ని నెడ
సేయఁ గడంగక పల్కి రిట్టులన్. 52

ఉ ఎవ్వఁడ వీవు మాభగిని
నిట్టులు తోడ్కొని వచ్చినాఁడ వీ
క్రొవ్వఁకఁ బాపువార మిది
గో కనుఁగొమ్మనిపల్కి వారలే

చివ్వకుఁ గాలు ద్రవ్వఁగను
జేతులఁ బట్టెను వింటి నాథుఁడున్
నెవ్వగ నేను వల్దనఁగ
నించిరి ముల్కుల నాదుసోదరుల్. 53

తే. అంత నాప్రియుఁ డల్లనఁ * జెంత నున్న
నన్ను నటుత్రోసి తనవింటి * నారిఁ దిగిచి
నిశితబాణపరంపర * నిగుడఁ జేసి
నొంప నాదుతోఁబుట్టులు * నుడివి రిట్లు. 54

క. తులువా మా చెలియలి ని
ర్మలతరవంశోద్భవ నిటు * మచ్చిడి వనికిన్
బలిమిం గొని తెచ్చితి వీ
ములుకులఁ దప్పించుకొనుము * ముచ్చిమి దగునే?

క. క్రొవ్వునఁ గన్నులు గానమి
నివ్విధమున మార్కొనెదవు * హేలాగతి ని
న్నివ్వనిఁ బొరివుచ్చెద మీ
జవ్వని నిఁక విడువవేని * సట లివి తగునే? 56

చ. కులముననో గుణమ్ములనొ
నొప్పనుతు ల్గనునట్టి స్త్రీనో

కలిమినో రూపసంపదనో
గాటఁపుబల్మినో నీకుగారవం?
బెలమిని గన్నుగాన కిటు
లీజవరాలిఁ గులీనఁ దెచ్చి యీ
నెలకువఁ జొచ్చి డాఁగితివి
నీదగుదిట్టతనం బదెట్టిదో. 57

వ. అనుడు నా ప్రియుం డెసందఁ గడుంగడు నిగుడుకినుక నడఁపఁజాలక బెడిదంపుటంపఱఁ దనభుజాదండగతకోదండంబున సంధించి చండతరక్రోధారుణనేత్రాంచలావిర్భూతవహ్నిస్ఫులింగరోచిర్జాలంబు లుల్కాలతెఱంగునెఱప, సతీక్షుధాప్రేరితవిపక్షవిక్షోభక్రియావిచక్షణహర్యక్షకిశోరంబు మదాంధసింధురయూధంబుపయింబోలె నాసోదరులపై నుఱికి సాయకవృష్టిఁ గురియింప వారుం గనలి యొక్కుమ్మడిఁ గవిసి యాబాణాసనగుణంబుఁ ద్రెంప నాతండు గటంబు లదరఁ గటకటంబడి పండ్లు పెటపెటం గొఱికి సింగంబుసటలటుల నిటలంబుపయిం బడుచికురపటలంబు నెట్టన వెనుద్రోసి యాకట్టేడులగు నాతోఁబుట్టులఁ గట్టలుక నిట్టలం

పుటల్గ్గఁ గురియించుచూడ్కులఁ జూచి నిట్టనిలిచి "మట్టుమీఱి యిట్టులు గాఱు లఱచు మీకుం దిట్ట తనంబుగలదేని నీపట్టినపాతంబు నెట్టైనఁ దప్పించుకొ నుఁ"డనుచుఁ దననడుమునఁ గట్టఁబడినపట్టియం దిగిచి నెట్టికొని వారి యంపకట్టియల సరకుగొనక బిట్టలయిం పఁ బ్రళయకాలకాలుండునుంబోలెఁ బొంగి నాయగ్ర జుండు మండిపడి "యిదెచూడు మిచ్చ్ండతరతరవారి నిన్నుం జెండాడి నీకండకావరంబును ఖండించు" నని యజ్ఞాండంబు బెండువడ నింపుకినుకం బలికి భండనం బునకు దొరంకొన నాఖండలుం డఖండభిదురపాణియై కొండలపయిం గవియుచందంబున నయ్యరవింద సుం దరవదనుండు నిజనిశితాసిదృఢముష్టిఁ గీలించి బిరబిరఁ ద్రిప్పి తద్భ్రమణాతివేగజనితాద్భుతనితాంతకాంతిచ్ఛ టలనుపమక్రోధక్షుభ్యన్నయనారుణప్రభాజాలంబుల తోడం గూడి ప్రజ్వలింప నాత్మీయలంఘనాతిజవంబున నికటతరుస్థితనీడజంబు లదరి పఱవ నమ్మదాంధులగు నాయనుజన్ములపై నుఱుక, వా రార్చి పేర్చి యర్చిష్మం తు నెదుర్కొనుశలభంబులభంగి మార్కొన నా మ

నూనాథుండు తననిశితఖడ్గపాతంబున నొక్కనికత్తిఁ తుత్తునియలుగఁ బఱచియు, నొండొక్కని కేలుఁ ద్రుంచియు, మఱొక్కని కాయంబు గాయంబుసేసియుఁ గారింప వారంత వేలఁ గడచి యుప్పొంగు కడలివడువునఁ బొరింబొరిఁ దెఱపిలేక పొంగునలుక మైమఱచి దరినున్న నన్నుఁ జుఱచుఱం జూచి తోఁచి పాదతాడితభుజంగంబులకైవడి నుద్దామలీలలఁ దీవరించు గదాదండమండితంబులౌ నిజభుజాదండంబుల నాచాయం జూచి "యోసి చెడుగ! నీపుట్టుక చేతనె మావంగడంబు పెంపుడించియు నియ్యలఁతివానిం గూడి యిటు వచ్చి యొక్కింతయుఁ జింతలేక యిక్కయ్యంబును దవ్వనన నిలిచి యుల్లం బలరఁ జూచుచున్న దానవు; కనుఁగొమ్మిదె వీని హృదయపుటభేదనం బొనర్చువార" మనియుదగ్రభంగి వాకొని చదల మిణుంగురు లెగయ నాగదలఁ గడుఁగడిమి సారించి నాచెంతఁ జూపుల నిగిడించియున్న మన్నాథుపెన్నురంబు గుఱిచేసి యత్యుద్ధతిమీఱి మోదుడు నతండతిదీనాలాపంబుల వియత్తలంబు మాఱుమ్రోయ నెదనెత్తురులు జొత్తిల

దంభోళిధారాపాతంబునఁ గృత్తపక్షంబై యిలఁ బడు ధరాధరంబు రేవఁ బుడమిం దూలి యశ్రుసిక్తంబులగు నేత్రాంచలంబుల నన్నుం గనుంగొని యిట్లు లనియె.

* చ. కలఁగఁగఁ జొచ్చె నామనము,
కాయము నొవ్వఁ దొడంగె, బాహువు
ల్బలిమిఁ దొఱంగి తూలెఁ, బటు
ప్రాణము లక్కట ఱొమ్ము గాడె, న
న్నెలమిని గూడి వచ్చి యిటు
లీవనియందుఁ జరించునిన్ను వం
తలఁ బడఁద్రోచి యీల్గఁగ వి
ధాత విధించెను గాదె క్రూరతన్ ! 59

క. అనుప్రియుపల్కులు నాచెవు
లను ముల్కులగతిఁ జొరంగ * లాపత్రి యటులా
డినపతిఁ గౌఁగిటఁ బొదువుచు
మన మెఱియఁగ వారిఁ గనుల*మార్కొని యంటిన్.

క. ఇదితగునే? మీ కయ్యో
మది గరఁగదె? సోదరి నిటు * భ్రమదింపఁగ నా

నె? దయాపరతఁ గనుఁగొనరె?
యిదె మీపదములకు నర్థి * నెఱఁగెదఁ గనుఁడీ. 61

ఉ. దిక్కొకయింత లేక కడు
దీనగతిం బలుమాఱు నీవిధిన్
దిక్కులు సూచి సాయమును
దెంపును గాంచక పల్కునాథుఁ జే
రుక్కునఁ జంపఁగాఁ దగునె
యుగ్గలి నేనను నేఁచనేనొకో?
మ్రొక్కెద నన్నలార ప్రియు
మున్నడి వీడరె నన్నుఁ గావరే. 62

మ. కరుణన్ బ్రోవరె నాదునాథు నితనిన్
గల్యాణముల్గల్గెడిన్;
దురితంబియ్యది చేయనేల యరులన్
దోశ్శక్తి శోభిల్లఁగన్
దురమందున్ దగ నోర్వఁగాఁ దలఁప కీ
దుష్కృత్యముం జేయనే
నె? రహిన్ జెల్లెలి నిట్టు లేఁచఁగను నే
నే మీకు యోచింపరే. 63

క. ప్రముక్కడిబలమిది మీకుఁ
దక్కిన నేమొకొ చెలియలి * తనువున నగ్గిన్
నెక్కొని దరికొల్పఁ దగదె
యుక్కివమున నిటుల లంప * నొప్పునె మీకున్?

తే. ఇట్టు లెంతయుఁ బలవించు * నట్టినన్ను
నగ్గిఁ గురియించుచూడ్కుల * నలిగి చూచి
వార లిట్లనిపల్కిరి * వనిత నీదు
తులువతనమునకు ఫలము * గలిగె నేఁడు. 65

ఉ. కాంచనగంధి కాంచనవి
కారములైనసముజ్జ్వలప్రభో
దంచితభూషణాళిరుచు
లద్భుతకాంతుల నీనఁ బ్రక్కలన్
సంచితవిక్రమాభ్యుదయ
శౌర్యనిధుల్ భటు లేపుమీఱఁగన్
మించునృపోత్తముల్ గవయ
మే లగు నీకును మాకుఁ జూడఁగన్. 66

తే. మమ్ముఁ గనుబ్రామి నిన్నట్లు * మచ్చుఁ జల్లి
వనికి నెలయించినట్టిఁడు * మనఁగరాదు

పొమ్ము మము వీడి యీతని * పొగరు మాన్చి
మఱియొకపనిఁ దలఁచువార * మఱక పోవె. 67

వ. అనిపలికి బాణబాణాసనంబులఁ గేల నందికొని. 68

క. కట్టిఁడులగు నాభ్రాతలు
కట్టలుక శిలీముఖతతిఁ * గారింపంగన్
దిట్టదనం బఱి నాథుఁడు
కట్టా పెనుమూర్ఛ నొందెఁ * గాలం బసదే? 69

క. దిక్కఱి పడునాథు నపుడు
చక్కఁడగఁ దలఁచి వారు * సరగున వింటన్
నెక్కలిపి ములుకు లేసిరి
మక్కువ నేవల దనంగ * మారకు లగుచున్. 70

క. నో రాడదు పై జరిగిన
ఘోరంబు నుడువఁ గటకట * గొబ్బున వారా
తీరునఁ దన్నై బాణా
సారము నిగిడింప నతఁడు * శివగతిఁ దూలెన్! 71

తే. ఒడలు నెత్తుటఁ దోఁగఁ దా * నుస్సురనుచుఁ
గన్నుఁగవఁ గొంత తెఱచి నా * యున్నయెడకుఁ

జూపు నిగిడించి పల్కంగ * నోప కకట
విడిచె నసువుల నాప్రాణ * విభుఁడు విభుఁడు! 72

తే. పంజరవిముక్తకీరదం * పతులకరణి
దోఁప శ్రీధామపురి వీడి * దాఁసఁగు గడచి
సుఖముఁ బడయంగ నెన్ని యా * శుభచరిత్రుఁ
గూడి వనిఁ జేరియు నతనిఁ * గోలుపోతి. 73

సీ. తమ్మితూండ్లను మెక్కి * తనరారుకోలఁకుల
దరి నిక్కి యంచలు * తనరుచోట,
జేగురునెరయించు * చిగురాకు సిరిమించి
మెసవి పాడెడుపిక * మెసఁగుచోటఁ,
జెలువారుక్రొమ్మావి * నలువారుచిల్కల
కలరుతం బలరారఁ * జెలఁగుచోట,
సుమబృందనిష్యంద * సుమధురమకరంద
మత్తాళిజాలంబు * మసలుచోట,
సినునికిరణంబు లోలయంగ * నెడము లిడక
నిక్కి క్రిక్కిఱియఁ బెరిఁగి * నింగి నొరయు
నవనిజాతంబు క్రీనీడ * నతనిఁ గూడి
లీల నానందవారిధిఁ * దేలుచుంటి. 74

* ఉ. చెందము కందళింపఁగను
డీకొని యాడుమ్మృగాళిఁ గాంచి యా
నందము మీఱ నో చెలువ
నాదగు నేరుపుఁ గాంచు మంచు వా
నిం దనకేలఁ బట్టుకొని
నిక్కపుఁగూరిమి నాకు నిచ్చినా
మందరధైర్యు నాథు విడి
ప్రమందెద నేఁ డిటు లల్పభాగ్యనై. 75

* తే. వలపు వెదచల్లుపూవుల * వలనఁ దొరఁగు
తేనెఁ గ్రోలుచు మత్తిల్లి * తివిరి మ్రోఁగు
తేంట్లయులివులు శ్రుతిగాఁగఁ * దెలిపి గనక
పాడి యుంచితి నానంద * వార్ధిఁ బతిని. 76

సీ. గగనంబుఁ జుంబించు * నగవాటిని వసించు
పులుగుగములకు మా * ఱులుఁగు లిడిచు,
నంచలంచల మించు * నంచలరవళికి
నానందపూరంబు * నందుకొనుచుఁ,
బురి విచ్చి సంతసం * బుల హెచ్చి వని మెచ్చి
యాడు కేకులసొబ * గమరఁ గనుచు,

మదనునిముల్కుల * పదను దీపింపఁగా
నలరునలరుల నే * పారఁ గొనుచుఁ,
గల్కిచిల్కలపల్కుల * కుల్కి వినుచుఁ,
దేంట్లరొదలకు మదిలోనఁ * దెప్పిఱిలుచు,
సరసుఁ బ్రియుఁ గూడి వనకేళి * సంతసిలుచు
మనినయాకాల మేరీతి * మఱతునొక్క. 77

తే. నామనోహరుఁ గినుకమై * నట్టడవిని
జంపితిమటంచు నానంద * జలధిఁ దేలి
యున్నవారు నాభ్రాతలు * నన్నతండు
పాయలేక యీపట్లనె * పరఁగువాఁడు. 78

తే. కన్నులఱమూసి నిదురింప * నెన్నునంత
నతఁడు తొంటిపగిదిఁ బ్రక్క * నలరువింటి
జోదుఁ బురుడించు తనరూపుఁ * జూపువాఁడు
నెఱయునాలింగనసుఖంబు * నెఱపువాఁడు. 79

సీ. పలలాస్థిగతమైన * బలుకాయమది పోయెఁ
గాని యాతనియాత్మ * గలదు చెంత,
నాతనిఁ బొరిమార్ప * నన్యులఁ బరిణయం
బౌదు నంచుఁ దలంచి * నాప్రాణ

ధన్యమైనజీవితే * శునిఁ జంపినట్టినా
భ్రాతలు గనరు నా * పట్టుదలను,
దేహసత్వము పోయెఁ, * దెంపు వాసెను నాకు,
నిఁక జమునిక్కకు * నేగవలయు,
జీవితాశయు రూపఱెఁ, * జెల్లదాకొక్క
యిందు నాజీవశేషంబు * నెలమిఁ గడచి
తుచ్ఛమానిట్టికాయంబుఁ * దొలఁచి ప్రియునిఁ
గూడి సంతోషజలధి నో * లాడఁ దలఁప? 80

శా. లీలన్ గాననభూజవారములఁ గే
ళీసక్తతన్ జక్కవల్
త్రైలోక్యంబులసౌఖ్యముల్ తలఁపకే
రాగిల్లుచున్ గాంతలన్
వాలాయంబుగఁ గూడి సంతసములన్
బాల్గొంచుఁ దా మాత్రలోఁ
జాల న్సౌఖ్యముఁ గాంచఁ జూచి మదిన
స్మన్నాథు ధ్యానించెదన్. 81

*క. అల్లన వీచెడుపయ్యెర
కుల్లము రంజిల్లఁ దీఁగె * టుయ్యేలపై వి

ద్యల్లతవలెఁ గ్రాలుపతియుఁ
జెల్లెను నే నిట్టి వగలఁ * జేడ్పడ నకటా. 82

ఉ. వానిమనోజ్ఞభాషణము
వానివినోదకథావిశేషముల్
వానిసుధీవిలాసగతి
వానిమనోహరసచ్చరిత్రముల్
వానిముఖేందుకాంతులును
వానివికాసపుఁగౌఁగిలింతలు౯
నే నెటు కాంతు నింకఁ గరు
ణింపరె దేవతలార నాపయి౯. 83

సీ. ఎవ్వానినామంబు * నేవేళఁ బఠియించి
ముక్తి నొందెను శుక * మునికులేశుఁ,
డేవాని వేడ్కమై * నేవేళ ధరియించి
కడిఁదియశాయశ మొందె * ఖగవరేణ్యుఁ,
డెవ్వని ధ్యానించి * యేవేళఁ బ్రహ్లాదుఁ
డభయంబుఁ గనె మహా * హ్లాదుఁ డగుచు,
నెవనిసఖ్యముచేత * నేవేళ నరులను
నిర్జించి పే రొందె * నర్జునుండు,

వక్రబాధితగజము న * వక్రఫణితిఁ
బ్రోచె నెవ్వాఁడు, దయ నట్టి * భువనవినుతుఁ
డాసతావనరతుఁడు లో * కైకనాథుఁ
డొకఁడె నాచింతలను బాప * నోపు ననఁగ. 84

ఉ. వంచన ని ట్లనాథగను
వారలు న న్నొనరించి క్రూరులై
చంచలలోచనా మగుడఁ
జారుగృహాంగణసీమఁ జేరఁగ
గొంచక రమ్ము; సత్కులజు
గొబ్బున నొక్కనిఁ దెచ్చి కూర్చి శ్రీ
మించఁగఁ బెండ్లి సేయుదుము
మే లగు నీకును మాకు నందుచేఁ. 85

క. నీదగునెలప్రాయము చెడి
పోదే యి ట్లడవి నెప్డుఁ * బొగులఁ దలంపఁ ?
వా దేటికి సతి రాఁగదె
మాదరి సుచరితఁ జరించి * మనుటయె యొప్పుఁ.

* చ. రతనముఁ గుందనంబునఁ గ
రం బుచితంబుగఁ గూర్చుభంగి నా

తతసుగుణాభిరాము శుభ
ధాముని రాజకుమారు నొక్కనిన్
బతి నొనరింప నెన్నుమమును
బాయుచు నల్పుని వీనిఁ గూడి యీ
వితమున వచ్చుట ల్పను నె
విశ్వజనస్తుతకీర్తి యాఱుఁగన్. 87

సీ. శ్రీలునాఁ జెలువారు * చెవులందు మెఱపుల
చవిఁ జూపి కమ్మలు * చౌకళింప,
గగనంబు నిరసించు * కౌను నరాణించు
బంగారుమొలనూలు * ప్రభలఁ బెనుప,
సంపంగిమొగ్గకు * సరిపోలుముక్కున
వజ్రంపుముంగర * వన్నె లొలుకఁ,
బూసరంబుల గెల్చి * పొలు పొందుకరములఁ
గనకకంకణములు * కాంతు లిడఁగ,
నీతనుద్యుతిచ్ఛటలచే * నాతతమగు
శోభ సమకూర్చి మనయింటి * సొబగుఁ బెంచి
మాకుఁ దుదిలేనిముదముల * నీక యిట్టు
లడవి నుండంగఁ దగదమ్మ * నడచి రమ్మ. 88

ఆ. అతివ రమ్ము నీకు * నమలోరుగుణుఁడైన
వాని నరసి వైభ * వంబు లలరఁ
బరిణయంబు సేయుఁ * బరఁగువారము వీని
నధమకులజుఁ గోర * నగునె నీకు? 89

క. మనవంశము మాయదె నీ
వనయము వీని నిటుఁ గూడి * యతిమాధ్యమునన్
మనమునఁ దలఁపక నవ్వెడి
జనులను వసియించుచుండ * సరసిజనయనా! 90

తోదకము. సరసిజలోచన * చయ్యన రావే
సిరులను వర్ధిలు * చెల్వుని నీకున్
సరియగువానిని * సాధుకులీనున్
బరిణయ మాడుదు * వంత లిఁ కేలా? 91

క. ఇదె వీఁడును గెడసెను మదిఁ
బదరఁగ వల దింటికి నిఁకఁ * బదవమ్మా, ర
మ్మెద నమ్మదము గడుంగడుఁ
గదురఁగ మనపురజనులకుఁ * గౌతుక మెసఁగన్.

వ. అని వచించిన నప్పలుకులు విన్నంత నా కవ్వన్నె
కాని తెగుదల స్మృతివిషయంబగుడుఁ జిందఱ

వందలుగాయై కడుఁ బరితపించుచిత్తంబుఁ జిక్కఁ బట్ట
నేరక. 93

క. తలపై మిన్నొరఁగినగతి
బల ముడిగి పడితి నిలపయి; * బాలిశు లన్నల్
చలమున ననుఁ దేర్చి నిలిపి
పలికిరి కోపంబు వీడి * పసవెడినాతోఁ. 94

ఉ నిక్కపుబుద్ధి గల్గి కడు
నేరుపు గల్గినదాన వంచు నీ
చక్కని మేనిఁ బోలుమతి
సారము గల్గినదాన వంచు నే
మక్కట యెప్పుడున్ దలఁచి
హారిగుణాళివిలోలుఁడై వగన్
జక్కనివానిఁ గూర్పమదిఁ
జాలఁ దలంచెడివార మంగనా. 95

తే. అట్టిపు మ్మిట్లు వంచించి * నట్టివీని
మట్టువెట్టితి మలుకయు * మానె నబల;
మమ్ము నూరక దూఱక * రమ్ము నేఁడు
పురికిఁ జని యందు సుఖ మందఁ * బోలు నీకు. 96

హాయగతి రగడ.

అన్నలు. ముగుద రమ్ము * ముదము మీఱఁ
దగవు లరయఁ * దగదె నీకుఁ?

నేను. జాలుఁ జాలు * సరణి దెలియ
కేల పలుక * నిట్టు లిపుడు?

అన్నలు. ఇంతి కోప * మింత యేల?
వంత నిట్లు * పదర వలదు.

నేను. అన్నలార * యగునె యిట్లు
వన్నె కానిఁ * బట్టి చంప?

అన్నలు. చాన వీఁడు * చావఁ దగును
బూని నిన్నుఁ * బొదివి తెచ్చె.

నేను. అకట నేనె * యతనిఁ గూడి
వెకలులార * వెన్బడితిని.

అన్నలు. ఏల నీకు * నేడ్వ నింక
బాల వీఁడు * బ్రతుకువాఁడె?

నేను. మాసె నకట * మనకులంబు!
పాసె విమల * భవ్యయశము!

అన్నలు. బాగుబాగు * పలువఁ జంప
నేగనొక్కొ * యెల్లయసము ?
నేను. చెల్లె నిటులు * చెల్వఁ బాసి
యుల్లమందు * నుడుకఁ జేసి
పొంగువారి * పొందువలదు ;
నింగి నొరయు * నిక్క వలదు ;
పొండు పొండు * పొగరు వలదు ;
ముండుకినుక * మాఁడ వలదు ;
అన్నలు. ప్రల్లదనులు * పలుక నేల ?
యిల్లుఁ జేర * నింక రమ్ము. 97

తే. నీదుమాటల జవదాట * నేర మింతి
నీవ రాణివై యేలుము * నెమ్మిఁ బురిని ;
ఏము నీపనిచినవాని * నెల్ల సేసి
సమ్మద మ్మొనఁగూర్తు మో * యమ్మ నీకు. 98

* సీ. లలితహర్మ్యస్థలి * నలరారుమృదుపాద
యుగళంబు వనిలోనఁ * బొగుల నేల ?
వీణానినాదంబు * వినువీను లీఘోర
మృగరావముల కులికి * సొగియ నేల ?

ఆలీజనాళితో * నానందమున నాఁడు
తనువల్లి కాననలోఁ * దలఁకి నేల?
సంతతమోదాబ్ధి * సరవి నోలాడెడు
స్వాంతంబు చింతల * సడల నేల?
కొమ్మ మా వెనువెంట రా * వమ్మ నీదు
నెమ్మనమ్మున కిమ్మైన * యెమ్మెకాని
సమ్మదమ్మునఁ బెండ్లాడి * నెమ్మిఁ గనుము;
యిమ్మహావిపినమ్ము నో * రమ్ము రమ్ము. 99

వ. అనునాయగ్రజన్ములపలుకులు కాననదారుసంఘంబుల నికషంబునం బొడమి దరికొని మిన్నొరయఁ బ్రజ్వలించునర్చిష్మంతునకు వాతహతులవలెఁ జింతాతప్తంబగు నాచిత్తంబునకుఁ బరిణమింపం గెరలి యత్తోఁబుట్టుల విలోకించి నే నిట్లంటి. 100

ఉత్సాహ. అన్నలార! యిట్టు లాడ
నౌనె మీకు? నీగతిన్
నన్ను నాథుఁగాఁగఁ జేసి
నయము వీడి యింటికిన్

జన్నె నన్నుఁ బిలువ? నకట
సర్వ మితనియందె నే
మున్న యుడినమదియు నెట్లు
మొనయు నితరుఁ జేరఁగన్? 101

శా. ఏమీ మీబలునీసు నేమనుదు ! నిం
దీనామనోనాథు సం
గ్రామక్షోణితలంబునన్ గరినతన్
గాంతాళము బూనుచున్
భీమంబౌ గతి వంచన న్గడపియున్
బేల్పోయి దుఃఖాబ్ధి ను
ద్దామస్థైర్యమునం దరింపఁ గనునన్
దాఁకింపఁగాఁ జెల్లునే? 102

* తే. ఆరయ బలారిపాలిత * మగుచు నెగడు
నట్టి యలకాపురమె యైన * నందుఁ జొరను;
ముగువ యబలారిపాలిత * మగుచు నెగడు
నట్టి యలకాపురం బెట్టు * లకట చొచ్చు? 103

క. వీరాపురి మీరే యేలుఁడు;
కాపుర మది మీకుఁ దగును; * గౌరవధన్యం

డాపురి నేలినజనకుఁడు
నాపాపవశంబునఁ జనె * నయ మిప్పు డతా.104

తే. అతఁడు గల్గిన మీ రిట్టు * లడరువారె?
ఇట్టిమీదౌష్ట్య మొప్పునె! * పట్టి మిమ్ము
మట్టువెట్టింపఁ దొడఁగఁడె? * మహితగుణుఁడ
తండు లేనియాపురమది * మండనిండు. 105

ఆ. అతఁడు చచ్చునపుడె * యాపురి వైధవ్య
దశను దాల్చె; నపుడె * ధరణిసురుఁడొ
కండు దెలిపె నింకఁ * గడుభీమమైనట్టి
చెడుగు లుప్పతిల్లఁ * దొడరు ననుచు. 106

ఆ. ఇదియె మొదలు; మీకు * నింకఁ గొన్నాళ్లకు
వైరివరులతోడి * పోరు గలుగు
నట్టియాహవంబు * నందు మీ రోడి యా
శత్రువరులచేతఁ * జచ్చువారు. 107

క. ఇది తప్పదు; కావున నెదఁ
బదరక పురిఁ జేరి బంధు * వర్గంబులతోఁ
గదియుచు బిడ్డల నాంధ్రను
సదయతఁ గన్గొనుఁడి యిపుడె*సంతసమారఁగా.108

క. నన్నిటుచేసిన యీ కాల
చన్నే? యీరక యడలంగఁ * జక్కటియానే?
మన్నాథునిఁ జక్కడిత
రెన్నఁగ నదియుఱక చనునె * యేలా వెఱవన్.109

క. చెల్లె ననాథఁగఁ జేసిన
నల్లలితయశం బలర నృ * శంసత మెఱయన్
మల్లుపెనంగునరులచే
మల్లడిగొని కాలుఁ జేరి * మాయుఁడు వేగన్.110

వ. అనునాపరుషవచనంబుల నాతోఁబుట్టు లాలించి య
క్కాలజ్ఞునిపలుకులు నిక్కంబు లగునో కో యని
చింతించి మించునెం జెలిఁ బరితపించుతమచిత్తంబులఁ
జిక్కఁబట్టనేరక తలలు వాంచి లోచనాంచలంబులఁ
గన్నీరు నించి తమచేసిన కార్యంబును మరల్పరామి
నెఱింగి నాదగు మనోదార్ఢ్యంబుఁ దలపోసి యత్యుష్ణ
నిశ్వాసపరంపరలచేత వీతవికాసంబులగు నిజవదన
సరసిజంబుల ముడుచుకొనుచుఁ గ్రేఁగంట నన్నుం గనుం
గొని "తల్లీ! యొడలెఱుంగక నీకిడుము లిడ నొడికట్టిన
మాకట్టిఁడితనంబు సైఁపవే? వీనిం దెగటార్ప నిం

దుండి తెరలి పురిఁ జేరి యొండొకనిఁ బెండిలియై సుఖం బుండఁ దలఁతు వ్రేక్కయని కఠినులమై యిక్కార్యం బునకుం బాలుపడితిమి. నీకు వీనియందుం గల్గు నిక్కం పుమక్కువ తెలిగెయుంగ రాము నింతయుం బాటిల్లె. ఇట్టి దుర్ఘటమైన పాపంబునకుఁ బాల్పడిన మే మిఁక నీమోముచందముఁ జూడనోపము. ఇఁక నిన్ను మాపు రికి రమ్మని నీచింతాక్రాంతంబగు చిత్తంబుఁ గారింప వెఱతుము. మఱియు విలయకృతాంతాతిభయదకోపా టోపంబునకు నెదదిగు లొందము. ఉన్న యొక్క చెల్లెలి నిట్లపారదుఃఖాంబుధి ముంచిన మే మెట్టిపోఁకఁ బోయి నను మాకు సమ్మతంబ. అప్పుడమివే ల్పన్నట్టు పరిపంథి వాహినులా శ్రీధామపురంబుఁ గవియనిమ్ము. రణరంగం బునం గడతేరు మా నెత్తురుల నీప్రియునికిం దర్పణంబు నెఱపి తుచ్ఛోచ్ఛ్వాసముదయమలినంబులగు నికా యంబులఁ దొలంచి పావనుల మయ్యెదము. ఇందున కేల వెఱవ? మాయొనర్చిన కొఱగానిపనులకుం గడుఁ గుంపు మా కరివరులచేతిమరణంబు సకలదురితవిచ్ఛే దకంబు గాదే? కానిమ్ము. వచ్చునది రానిమ్ము. మృత్యు

దేవతాసందర్శనంబున కెదురు చూచుచున్నారము. పోయివచ్చెద మమ్మ. మమ్ము మన్నింపుమా యని వేడఁ జాల మమ్మా..... అయ్యో! నిన్నిక్కా-అడవి నొంటి డించి పోఁ గాల్లాడకున్న వే! ఐన నీ మనోనాథప్రాణాప హారులమగు మాయునికి నీనెమ్మనం బెరిఁయింపకున్నె? ఇదె పోయెదము. అదె కాలునినికాయంబు కన్ను లకుఁ బొడకట్టుచున్నది. మాకై నీ వడలవల దమ్మా. మాచేతలనె మేము పొలియువార మమ్మా'',యనిపల్కి పెద్దపెట్టున వాపోవుచు నన్ను వదలి కాంతారంబు నిర్గమించి పురిని జేరిరి. 111

క. అయ్యో దుఃఖము దరికొనె
నయ్యా; యీతనువు వీడ * నగు విధి నెఱుఁగన్;
గయ్యంబున మగఁ డీల్గెను
దయ్యము నను నిలిపె నకట * తల్లడపడఁగన్! 112

* సీ. విరహిణీజనములు * వీతాసువులు గాఁగ
వలపులఁ బెర రేఁచి * పవనుఁ డాలయఁ,
గందర్పశరవిద్ధ * కాంతాళి తపియింప
వెన్నెల లొలయించి * విధుఁడు రేఁగ,

సంగజానలకీల * లలమంగ నలసిన
ముకురాస్య లడలంగఁ * బకము లడరఁ,
పతివియోగజనిత * బాధల సైఁపని
తెఱవలు కుందఁగఁ * దేంట్లు గ్రమ్మఁ,
గుసుమవిసరంబులవి చుఱు * కుక్కనను దనుపుఁ
గాఁడఁగ, లతాంతమంజరీ * గళితమధుర
సంబు నెమ్మేనిపైఁ జింద * సడల కెట్లు
నిలుచుఁ బతిఁ బాసి పొగిలెడు * నెలఁత చెపుమ.
* ఉ. ఒక్కొక నాఁడు నన్ను విడి
యొక్కెడ కానకు నేగి డాఁగు; నే
నెక్కునుఁ ద్రిచేఁ గలఁగి
నిక్కువ మెన్నఁగ లేక నల్లడల్
పొక్కుచుఁ గాంచ నావెనుకఁ
బొంచుచు నల్లన వచ్చి నాకనుల్
గ్రక్కున మూయునాథు నెటు
కాంతు నిఁ కెట్టులు తాల్తుఁ బ్రాణముల్. 114
వ. వెండియు నొక్కకిరాతుం డొక్కనాఁడు నాకుఁ దెలి
పిన దే మనిన. 115

తే. అట్టు లానాఁడు నాయన్న * లడవిఁ గడచి
వీడు సేరంగఁ జనునంత * వీరవర్యు
లైన యరిరాజు లాపురి * నాక్రమించి
యడరఁ గాంచి పోరున కట్టె * కడఁగిరంట. 116

వ. మఱియు నక్కయ్యం బతిఘోరంబగుటయు నాశత్రు యోధుల సైన్యంబసంఖ్య రథగజతురగపదాతిసంపన్నం బగుటయు నాసహజన్ములకు యుద్ధసన్నాహంబునకుఁ దెలుపి లేమిచేతను మావారిబలంబులు క్షీణింపఁ దొడం గుటంజేసి. 117

తే. అల్లమెఱుకు తెలిపెను వా * రెల్లఁ జత్తు
రనుచు; నా ప్రాణధనమైన * యనుఁగు మగఁడు
నేగె; నక్కట నలువ తా * నెంత కఠినుఁ
డయ్య నన్నిట్లు వాపోవు * మని మె నిలిపి! 118

వ. మదీయక్రూరసహోదరప్రయుక్తాతి నిశితాయుధ పరంపరాహతింజేసి మన్నాథతనుస్రవదరుణక్షతజ ధారాపంకిలంబగు నియ్యిలాతలంబున జననంబునొం దిన యీలతామతల్లిక మదశ్రుపూరపరిషేచనంబునం

బెరిఁగి మత్ప్రాణనాథబంధురానురాగసూచకంబుగ
నిక్కుసుమంబు ననుదినంబు నాకర్షించుచుండు. 119

* చ. పరిమళము ల్దిగంతములఁ
బర్వెడు పువ్వులతేనె మెక్కి, నా
పురుషుఁడు చెంత నిల్చునల
పొల్పున కుల్లమునందు నిక్కి, కా
తరహరిణంబులన్ గనఁగఁ
దద్దయు వేడ్కల సొక్కి యాడు నా
కరిగొని ధాత మోదముల
నంతయు నొక్కట పాపెఁ గ్రూరతన్. 120

* తే. సొబగు లేమావిపూదేనె * సోనఁ జిల్కు
గొనబు పొదరింటఁ జిగురుపా * న్పున వసించి
మోడిఁ బతితోడ సరసంబు * లాడినట్టి
నాకు నొడగూర్చె నీవంత * నలువ యకట! 121

* సీ. తీరైనమల్లికా * కోరకంబులఁ గాంచి
చెల్వునిరదనాళి * చెలువుఁ దలఁచి,
సరసంపురుచిమీఱు * సరసిజంబులఁ గాంచి
చెల్వునినెమ్మోము * చెలువుఁ దలఁచి,

వలపుల వెదచల్లు * కలువలనేత్రేఁ గాంచి
చెల్వునియక్షుల * చెలువుఁ దలఁచి,
సిరిమించుసంపెఁగ * విరులహారాసును గాంచి
చెల్వునినాసిక * చెలువుఁ దలఁచి,
కుసుమకోమలాంగుని నాథు * నేసక మెసఁగు
చింత పొదలంగఁ బొగిలెడు * చిత్తమందు
నెన్ని యీవిరాళిని గుంద * నెట్లు సైఁతు!
నెట్టు లీదుఃఖపాథోధి * నీఁదుదాన! 122

* ఉ. వెన్నెలజేఁడు కాననము
వెల్లగఁ జేయుచు నాకసంబునన్
జెన్నలరారఁగాఁ బతినిఁ
జేరి వనాంతర సీమలన్ మనం
బెన్నఁగరాని మోదముల
నెంతయుఁ దేలఁగ నిందు నంను వే
డ్కన్నడయాడుదాన నిదె
కాంతునిఁ బాసి విరాళిఁ గుందెదన్! 123

తే. నాఁడు కౌరవసభయందు * నయము వీడి
ద్రౌపదీసతి వలువలఁ * బాపజాతి

దుస్ససేనుఁ డొలువఁ గాంచి * తుఱఁగలించు
చీర లిడి సాధ్విఁ బ్రోచిన * శౌరిఁ దలఁతు. 124

సుగంధి. నన్నుఁ బ్రోవ వేల శ్రీశ
నందగోపనందనా?
యన్నలెల్ల నిక్క నాదు
ప్రాణనాథుఁ జంపి యా
పన్నఁ జేసి రయ్య నన్ను,
భవ్యకీర్తిఁ గాంతునిఁ
సన్నుతాంగుఁ బాసి క్రుందు
చాన నన్నుఁ జూడవే. 125

* సీ. మలయాగమునఁ బుట్టి * మారునిఁ జేపట్టి
పరిమళంబుల దొట్టి * పఱచుగాలి,
కానందమున నిక్కి * యాసవంబుల మెక్కి
పూవులపయి నెక్కి * పొదలునళికి,
సరసులదరిఁ జేరి * కరము బారులు దీరి
నీరు ద్రావుచు మీఱి * నిగుడు లేళ్ల,
కందమౌనడఁ గాంచి * యల్లన నడ తెంచి
మ్రోల వేడ్కల మించి * మురియునంచ,

కెడఁద నలరుకాల * మెడలంగ నీరీతి
సంతసంబు లెల్ల * జాఱ నయ్యె
నకట ధాత చింత * నడలుమా యని యిట్టు
లదయుఁ డయి విధించె * నలమె వగలు! 126

తే. ఈభువి నిఁక వసింపఁగ * నిచ్చ లేదు
మున్నె జీవితేశుఁడు చని * యున్న యట్టి
యెడ్డను ననుఁ జేర్చి నా మ్రొక్కు * లెల్లఁ గొనుము
పార్థసారథి కారుణ్య * భవ్యశరధి. 127

* సీ. వల్లీమతల్లజం * బల్ల నల్లన నెక్కి
యుయ్యేల లూఁగిన * యురవు గడచె!
సురభిళామోదసం * భరితాటవికపుష్ప
వారము లలచోట్ల * వలపు చెల్లె!
శుకపికంబులతోడ * సొంపొంద గానంబు
సలిపెడు నేరుపు * సడలి యడఁగెఁ!
గడుకూర్మి నడుకాన * నడయాడి మోదంబుఁ
జెందెడుబుద్ధియుఁ * గంది పోగిలెఁ!
బూలపొదరింట డాఁగెడు * పోలుపు వీడె!
నలరులను జిమ్ముబలు వేడ్క * లలఁతు లయ్యెఁ!

బతియు నను వీడి నాకంబు * బడిసినంత
కట్ట యేరీతిఁ గాలంబుఁ * గడపుదాన! 128

క. తనయాశ్రితు బీభత్సుని
నసయంబును బ్రోవఁదలఁచి * యతనికి సఖుఁడై
వినయమున సారథియగుచు
నని జయమొందించిన హరి * నర్థిఁదలంతుఁన్. 129

* సీ. ఏదేవుపదయుగ్మ * మేవేళ ధ్యానించి
విజయుఁ డయ్యెను యల్ల * భిసురసాణి,
ఏనాథుఁ దలపోసి * యేవేళఁ దాయుధి
ష్ఠిరుఁ డయ్యెనో పాండు * వరసుతుండు,
ఏవీరుఁ గొలుచుచు * నేవేళ నరులకు
బీభత్సుఁ డయ్యెనో * శ్వేతవాహుఁ,
డేధీరుఁ గీర్తించి * యేవేళఁ జతురాస్యుఁ
డయ్యెనో నలువ తా * ననువు మీఱ,
నేరమణుఁ దాల్చి శేషాహి * భూరిమహిమ
నలయనంతాఖ్య నార్జించె * నట్టిమాని
వంద్యు నాశ్రితరక్షకు * భవ్యుఁ గొలుతు
భక్తజనకల్పభూజు నా * వరదరాజు. 130

మత్తకోకిల. లోకరక్షక మౌనిచిత్తవి
లోల దేవ సురావనా
నాకు నీభువి దిక్కు లేదు; దిక
న్నన్నుఁ బ్రోవవె శ్రీపతీ;
నీకు మ్రొక్కెద నాథుఁ జేర్పవె
నేడు నాదగు ప్రాణముల్
వీడఁ బాపుచుఁ; గాంతురూపును
వేడ్కమైఁ గనఁ జేయవే. 131

* * * * * * * *

మ. అకటా యిట్లని పల్కుచుల్ బనవున
య్యబ్జాతపత్రాక్షికిన్
వికలంబౌ మది వంత వెల్లివిరియన్
వేగించుతాపాగ్ని యా
సకియం దార్కొని యేర్పఁగా నసువులన్
జంద్రాస్య తా వీడి నా
యకు నైక్యంబును గాంచె దక్షజ శివై
క్యం బొందుచందంబునన్. 132

లలిత విద్యావినోదియై * చెలువుమీఱు
శ్రీపనప్పాకవంశాబ్ధి * శీతకిరణుఁ
డౌ ననంతార్యవర్య ప్రి * యాత్మజుండు
శ్రీనివాసుండు రచియించె * దీని నిట్లు. 13

THE VAIJAYANTI PRESS, MOUNT ROAD, MADRAS.

మాలిని.

సరసిజదళనేత్రా * శాంకరీభర్తృమిత్రా
వరజలధరదేహా * భవ్యపక్షీంద్రవాహా
సురమునిజనరక్షా * శుద్ధకారుణ్యపక్షా
పరమపదనివాసా * వల్లవీహృద్విలాసా 133

ఈసతీమణిచరితంబు * నేను నీదు
కరుణచే రచియింపంగఁ * గల్గినాఁడ;
నీశిశువుకృతిఁ గైకొను * మిందిరేశ;
చెలిమిఁ గన బుధులను బురి * కొలుపుమయ్య. 134

తనభోగవైభవం * బున కెంతయును మెచ్చు
నాయనంతునితల * లల్లలాడఁ,
దనవాగ్విలసనంబుఁ * దాఁ దాల్చినయనంతు
పదమది పలుమాఱు * బదరి మ్రోయుఁ,
దనతాలిమికి ననం * తాదేవి కడునోడి
యచలయై వెలుఁగున * నట్టె నిలువఁ,
దనయాత్రికావన * మును గాంచి నెమ్మదిఁ
గడలి ననంతుఁడు * గన్ను మోడ్పు,